# ఇండియన్ పాలిటీ

## భారత న్యాయవ్యవస్థ

**1.** సుప్రీంకోర్టును 1950 జనవరి 26 కు ముందు ఏమనేవారు?

1) ఇంపీరియల్ కోర్టు  2) ఫెడరల్ కోర్టు
3) ప్రీవి కౌన్సిల్  4) అపెక్స్ కోర్టు

**2.** సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?

1) ప్రధాని  2) రాష్ట్రపతి  3) కొలీజియం  4) పై అందరూ

**3.** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులు కావాలంటే ఉండాల్సిన కనీస వయసు?

1) 25 సంవత్సరాలు  2) 30 సంవత్సరాలు
3) 35 సంవత్సరాలు  4) రాజ్యాంగం నిర్దేశించలేదు

**4.** భారత సుప్రీంకోర్టుకు సంబంధించి సరైనవాటిని గుర్తించండి.

A) 1935 చట్టం ద్వారా ఏర్పడిన ఫెడరల్ కోర్టు స్థానంలో సుప్రీంకోర్టు ఏర్పడింది
B) 1950 జనవరి 28 న భారత సుప్రీంకోర్టు ప్రారంభమైంది (First Sitting)
C) రాజ్యాంగంలోని అయిదో భాగంలో 124 నుంచి 147 ఆర్టికల్స్ సుప్రీంకోర్టుకు సంబంధించినవి
D) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం పార్లమెంట్‌కు ఉంది.

1) A, B, C, D  2) D, B, A  3) B, C, D  4) C, B, A

**5.** భారత రాష్ట్రపతి దేన్ని ప్రాతిపదికగా తీసుకుని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా తొలగిస్తారు?

1) కేంద్ర కేబినెట్ తీర్మానం
2) ప్రధాన న్యాయమూర్తి రహస్య నివేదిక
3) పార్లమెంట్ ఆమోదించిన అభిశంసన తీర్మానం
4) సీనియర్ న్యాయమూర్తుల కొలీజియం నివేదిక

**6.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు?

1) 65  2) 62
3) 60  4) రాజ్యాంగం నిర్ధారించలేదు

**7.** కింది ఆర్టికల్స్‌ను సంబంధిత వివరణలతో జతపరచండి.

A) ఆర్టికల్ 32  I) హైకోర్టుకు రిట్లు జారీ చేసే అధికారం
B) ఆర్టికల్ 226  II) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టు ఏర్పాటు
C) ఆర్టికల్ 231  III) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడానికి సుప్రీంకోర్టుకున్న అధికారం
D) ఆర్టికల్ 147  IV) సుప్రీంకోర్టుకు రిట్లు జారీ చేసే అధికారం

1) A-III, B-I, C-II, D-IV  2) A-III, B-II, C-I, D-IV
3) A-IV, B-I, C-II, D-III  4) A-IV, B-II, C-I, D-III

**8.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ కాలం ఎన్నేళ్లు?

1) 4  2) 5
3) 6  4) రాజ్యాంగం నిర్ధారించలేదు



www.eenadupratibha.net

**9.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామక అర్హతల్లో లేనిది?

1) హైకోర్టులో అయిదేళ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి.

2) హైకోర్టులో పదేళ్లు న్యాయవాదిగా పని చేసి ఉండాలి.

3) జ్యుడీషియల్ కమిషన్‌లో సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉండాలి.

4) సుప్రసిద్ధ న్యాయకోవిదుడై ఉండాలి.

**10.** **ప్రతిపాదన (A):** రిట్ల జారీలో సుప్రీంకోర్టు కంటే హైకోర్టుకే విస్తృత పరిధి ఉంది.

**హేతువు (R):** సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల విషయంలో మాత్రమే రిట్లు జారీ చేయగలదు. కానీ హైకోర్టు ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలకు సంబంధించి కూడా రిట్లు జారీ చేయగలదు.

1) A, R సరైనవి. A కి R సరైన వివరణ.

2) A, R రెండూ సరైనవే కానీ, A కి R సరైన వివరణ కాదు.

3) A సరైంది, కానీ R తప్పు.

4) A తప్పు, కానీ R సరైంది.

**11.** కేంద్ర, రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాలు, జారీ చేసిన ఉత్తర్వుల రాజ్యాంగబద్ధతను పరిశీలించడానికి సుప్రీంకోర్టుకు ఉన్న అధికారం ఏది?

1) ప్రాథమిక అధికార పరిధి
2) అప్పీళ్ల అధికార పరిధి
3) న్యాయ సమీక్షాధికారం
4) సలహా అధికార పరిధి

**12.** ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు ఎవరు కోరితే సలహా ఇస్తుంది?

1) కేంద్ర కేబినెట్
2) పార్లమెంట్
3) ప్రధాని
4) రాష్ట్రపతి

**13.** భారతదేశంలో 1862 లో ఏర్పాటు చేసిన మొదటి హైకోర్టు ఏది?

1) కలకత్తా హైకోర్టు
2) బాంబే హైకోర్టు
3) మద్రాస్ హైకోర్టు
4) పై మూడు

**14.** కిందివాటిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సంబంధించి తప్పుగా పేర్కొన్నది?

1) వీరి విధి నిర్వహణ తీరును కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో చర్చించకూడదు

2) పదవీవిరమణ తర్వాత వీరు భారత భూభాగంలోని ఏ న్యాయస్థానంలోనూ ప్రాక్టీస్ చేయకూడదు.

3) వీరి పదవీకాలం రాష్ట్రపతి అభీష్టం మేరకు ఉంటుంది.

4) వీరి జీతభత్యాలు, పింఛన్లు లాంటివి భారత సంచిత నిధి ద్వారా జారీ అవుతాయి.

**15.** పదవీవిరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు న్యాయవాద వృత్తి ఎక్కడ చేపట్టవచ్చు?

1) దేశంలో ఏదైనా హైకోర్టులో మాత్రమే

2) సుప్రీంకోర్టులో మాత్రమే

3) హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో తప్ప మరెక్కడా న్యాయవాద వృత్తి చేపట్టకూడదు

4) రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులు దేశంలోని ఏ కోర్టులోనూ ప్రాక్టీస్ చేయకూడదు

**16.** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించేటప్పుడు, రాష్ట్రపతి కిందివారిలో ఎవరిని సంప్రదిస్తారు?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) ఆ రాష్ట్ర గవర్నర్
3) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి
4) 1, 2

**17.** కింది అంశాలను జతపరచండి:

A) సుప్రీంకోర్టు ప్రథమ ప్రధాన న్యాయమూర్తి (CJI) — I) జస్టిస్ కె.ఎన్. సింగ్

B) ఎక్కువ కాలం కొనసాగిన CJI — II) జస్టిస్ టి.ఎస్. ఠాకూర్

C) తక్కువ కాలం పనిచేసిన CJI — III) జస్టిస్ హెచ్.జె. కానియా

D) ప్రస్తుత CJI — IV) జస్టిస్ వై.వి. చంద్రచూడ్

1) A-II, B-IV, C-I, D-III　　2) A-II, B-I, C-IV, D-III

3) A-I, B-II, C-III, D-IV　　4) A-III, B-IV, C-I, D-II

**18.** ఎల్. చంద్రకుమార్ కేసు (1997) లో 'సుప్రీంకోర్టు, హైకోర్టుల ఏ అధికార పరిధి రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ఒక భాగమని' సుప్రీంకోర్టు అభిప్రాయపడింది?

1) అప్పీళ్ల అధికార పరిధి　　2) రిట్లు జారీ చేసే అధికారం

3) కోర్ట్ ఆఫ్ రికార్డ్స్　　4) న్యాయ సమీక్షాధికారం

**19.** హైకోర్టు న్యాయమూర్తుల నియామక అర్హతలను గుర్తించండి.

A) భారత భూభాగంలో కనీసం 10 సంవత్సరాల కాలం జ్యుడీషియల్ పదవి నిర్వహించి ఉండాలి.

B) కనీసం 10 సంవత్సరాల కాలం హైకోర్టు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి

1) A లేదా B　　2) B మాత్రమే

3) A మాత్రమే　　4) A, B

**20.** కిందివారిలో 'జ్యుడీషియల్ సర్వీస్' విభాగంలోకి వచ్చేవారు?

1) జిల్లా జడ్జి, వారి కంటే దిగువస్థాయి సివిల్ జ్యుడీషియల్ ఉద్యోగులు

2) హైకోర్టు జడ్జి, వారి కంటే దిగువస్థాయి సివిల్, క్రిమినల్ కోర్టు న్యాయమూర్తులు

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తి, వారి కంటే దిగువస్థాయి క్రిమినల్ కోర్టు న్యాయమూర్తులు

4) పై వారందరూ

**21.** భారత న్యాయవ్యవస్థ లక్షణాలేవి?

A) ఏకీకృత న్యాయవ్యవస్థ　　B) స్వతంత్ర ప్రతిపత్తి

C) కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరు చేయడం　　D) న్యాయ సమీక్షాధికారం

1) A, B, C　　2) B, C, D　　3) C, D, A　　4) D, C, B, A

**22.** సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ రాజీనామా పత్రాన్ని ఎవరికి ఇస్తారు?

1) ప్రధాన న్యాయమూర్తి　　2) రాష్ట్రపతి

3) అటార్నీ జనరల్　　4) కేంద్ర న్యాయశాఖామంత్రి

**23.** రాష్ట్ర గవర్నర్ జిల్లా న్యాయమూర్తిని నియమించేటప్పుడు పరిశీలించే అర్హతల్లో లేనిది ఏది?

1) కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో అధికారిగా ఉండరాదు.

2) దిగువ కోర్టుల్లో కనీసం 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా అనుభవం.

3) ఏడు సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తూ ఉండాలి.

4) అతడి నియామకాన్ని హైకోర్టు సిఫారసు చేయాలి.

www.eenadupratibha.net

**24.** కిందివారిలో తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) జస్టిస్ ఎస్.ఎం. సిక్రీ
2) జస్టిస్ ఆర్.ఎస్. పాఠక్
3) జస్టిస్ ఎం. హిదయతుల్లా
4) జస్టిస్ ఎ.ఎం. అహ్మదీ

**25.** కింద పేర్కొన్న సుప్రీంకోర్టు అధికారాలను, వాటి వివరణలతో జతపరచండి.

A) ప్రాథమిక — I) రాజ్యాంగ వ్యతిరేక విచారణాధికారం చట్టాలను రద్దుచేయడం
B) రిట్లు జారీ చేసే అధికారం — II) తీర్పులను రికార్డు చేయడం
C) న్యాయ సమీక్షాధికారం — III) రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం
D) కోర్ట్ ఆఫ్ రికార్డ్స్ — IV) ప్రాథమిక హక్కుల రక్షణ

1) A-III, B-IV, C-I, D-II
2) A-II, B-IV, C-I, D-III
3) A-I, B-III, C-IV, D-II
4) A-IV, B-I, C-III, D-II

**26.** సుప్రీంకోర్టు/ హైకోర్టు న్యాయమూర్తుల అభిశంసన ప్రతిపాదనపై లోక్‌సభలో ఎంతమంది సభ్యులు, రాజ్యసభలో ఎంతమంది సభ్యులు సంతకం చేసి సభాధ్యక్షులకు (స్పీకర్/ ఛైర్మన్) పంపాలి?

1) 75, 50
2) 50, 50
3) 1/3, 1/4
4) 100, 50

**27.** సుప్రీంకోర్టుకు సంబంధించిన అన్నిరకాల ఖర్చులు (నిర్వహణ వ్యయం, జీతాలు, పింఛన్లు...) కింద పేర్కొన్నవాటిలో దేని నుంచి ఖర్చు చేస్తారు?

1) వార్షిక బడ్జెట్
2) భారత సంచిత నిధి
3) పార్లమెంట్ బడ్జెట్ ఖాతా
4) ఇండియన్ జ్యుడీషియల్ ఫండ్

**28.** కింద పేర్కొన్న వాటిలో సుప్రీంకోర్టు ఇతర అధికారాల పరిధిలోకి వచ్చేవి ఏవి?

A) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలను అది విచారిస్తుంది.
B) రాష్ట్రపతి నిర్దేశం మేరకు యూపీఎస్సీ ఛైర్మన్, సభ్యుల ప్రవర్తన, క్రమశిక్షణలను విచారిస్తుంది.
C) తాను ఇచ్చిన తీర్పులను, ఉత్తర్వులను తానే సమీక్షిస్తుంది.
D) రాజ్యాంగాన్ని తుదిగా వ్యాఖ్యానిస్తుంది.

1) B, C, D
2) C, D, A
3) A, B, C
4) A, B, C, D

**29.** కింద పేర్కొన్న తన భౌగోళిక పరిధిలోని ఏ అంశాలపై ఒక రాష్ట్ర హైకోర్టుకు పర్యవేక్షణాధికారం ఉండదు?

1) జిల్లా సెషన్స్ కోర్టులు
2) రాష్ట్ర పరిపాలన ట్రైబునల్స్
3) మిలిటరీ కోర్టులు
4) మున్సిఫ్ కోర్టులు

**30.** ఇటీవల సుప్రీంకోర్టు కావేరి నదీజలాల పంపిణీపై ఇచ్చిన తీర్పు కింది ఏ రెండు రాష్ట్రాలకు సంబంధించింది?

1) కేరళ - కర్ణాటక
2) తమిళనాడు - కేరళ
3) కర్ణాటక - తమిళనాడు
4) ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక

**31.** కింది అంశాలను జతపరచండి:

A) మీరా సాహెబ్ ఫాతిమాబీవీ — I) ప్రథమ భారతీయ మహిళా న్యాయవాది
B) లీలా సేథ్ — II) హైకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి
C) కార్నెలై సొరాబ్జీ — III) సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి
D) అన్నా చాందీ — IV) హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి

1) A-III, B-IV, C-I, D-II
2) A-II, B-I, C-IV, D-III
3) A-II, B-IV, C-I, D-III
4) A-III, B-I, C-IV, D-II

**32.** రాష్ట్ర న్యాయ సర్వీసులకు వ్యక్తుల నియామకంలో పాలుపంచుకునేవారు (participators) ఎవరు?

1) రాష్ట్ర గవర్నర్
2) రాష్ట్ర హైకోర్టు
3) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్
4) పై వారందరూ

**33.** **ప్రతిపాదన (A):** జిల్లా న్యాయమూర్తి సెషన్స్ న్యాయమూర్తి కూడా.

**హేతువు (R):** సివిల్ కేసులు విచారించినప్పుడు అతడిని జిల్లా న్యాయమూర్తి అని, క్రిమినల్ కేసులు విచారించినప్పుడు సెషన్స్ న్యాయమూర్తి అని అంటారు.

1) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవే, కానీ A కి R సరైన వివరణ కాదు.
3) A సరైందే కానీ R తప్పు.
4) A తప్పు కానీ R సరైంది.

**జవాబులు**

1-2; 2-2; 3-4; 4-1; 5-3; 6-1; 7-3; 8-4; 9-3; 10-1 ; 11-3 ; 12-4; 13-1; 14-3; 15-3; 16-4; 17-4; 18-2; 19-1; 20-1; 21-4; 22-2; 23-2; 24-3; 25-1; 26-4; 27-2; 28-4; 29-3; 30-3; 31-1; 32-4; 33-1.

**- టి. రామకృష్ణ**

www.eenadupratibha.net